


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శనివారం | 5 జులై 2025





# పదవికి పైరవీలు అవసరం లేదు

## కష్టపడే కార్యకర్తల పనితీరు అధిష్ఠానం వద్ద ఉంది

- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ను విజయవంతం చేద్దాం,,
- మహానాడు విజయవంతం చేసినందుకు అన్నమయ్య డ్యాం ప్రకటన వచ్చింది,,
- గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా అని ప్రజలకు వివరించాలి,,,
- సంస్థాగతంగా టిడిపి కి ఎదురులేదు,,,
- భవిష్యత్తులో రాజంపేటలో టిడిపి జెండా ఎగరేలా కృషి చేయాలి,,,
- రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

2 లో





# చమర్తి ఆధ్వర్యంలో గ్రామాల్లో గంగోత్రి

-సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో

-ఒక వైపు సుపరిపాలన తొలి అడుగు

-మరో వైపు నీటి సమస్యకు పరిష్కారానికి ప్రాధాన్యత

-కట్టావారిపల్లిలో తొలి అడుగు కార్యక్రమంలో తాగునీటి బోరు ప్రారంభించిన చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** చమర్తి ఆధ్వర్యంలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో గంగోత్రి కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఒక వైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో కొనసాగి స్తున్నారు. శుక్రవారం ఉదయం రాజంపేట మిగతా 2లో





# మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

-నక్కజిత్తుల ఆలోచనలతో వైసిపి నాటకాలు

-మెరుగైన రేట్లను ప్రభుత్వం అందిస్తుంది

-సిండికేట్లకు కొమ్ముకాసేందుకే జగన్ చిత్తూరు పర్యటన

-రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ ఫ్యాక్టరీలు కొనుగోలు చేయాల్సిన ధరలు 8 రూపాయలుగా, అలాగే ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ నాలుగు రూపాయలతో కలిపి 12 రూపాయలుగా అందిస్తుంటే, తప్పుడు ఆలోచనలతో జిత్తుల మారి వేషాలతో సిండికేట్లతో మిగతా 2లో

## మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)** రైతులను దోచుకుంటున్న వారికి అండగా నిలిచేందుకు జగన్ రెడ్డి చిత్తూరు పర్యటన చేస్తున్నారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మామిడి దిగుబడి అయిందని, ఎగుమతులు లేక గత ఏడాది 1.5 లక్షల మెట్రిక్ టన్నుల పల్స్ మిగిలిపోయిందని, ఈ కారణాలను ముందే గ్రహించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందని, వైసిపి హయాంలో నాలుగు రూపాయల నుండి ఆరు రూపాయలకు పడిపోయిన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అయితే తాము రైతులకు మెరుగైన రేట్లు కల్పించేందుకు పనిచేస్తుంటే వైసీపీ నాయకుల ఆధ్వర్యం లో నడుస్తున్న అనేక ఫ్యాక్టరీలు సిండికేట్ గా రైతులను దోచుకుంటుంటే జగన్ రెడ్డి సిండికేట్లకు మద్దతు పలికేందుకు చిత్తూరు జిల్లా పర్యటన చేయడం సిగ్గుచేటని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోకుండా మూడు రూపాయలకు కొనుగోలు చేసేందుకు సిద్ధమైన పిఎల్ఆర్ ఫుడ్ మీ పెద్దిరెడ్డి కుటుంబానివి కావా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నేత ప్రకాష్ రెడ్డికి చెందిన సిజిఆర్ ఫుడ్స్ మూడు రూపాయలకే రైతుల నుండి బెదిరించి కొనుగోలు చేయడం నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కావాలని తక్కువ రేట్లకు కొనుగోలు చేయించి సిండికేట్ గా మారి వైసిపి నేతల ఆధ్వర్యంలో నడుస్తున్న ఫ్యాక్టరీలలో ఎందుకు తక్కువకు కొనుగోలు చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలలో అధికంగా పండే మామిడిని తక్కువ ధరకు కొనుగోలు చేసేలా కుట్రలు పని తిరిగి ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు రాజకీయ యాత్రల పేరుతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్న వైసీపీకి తగిన గుణపాఠం రైతులే చెప్తారని, ఇప్పటికే రైతుల కోసం కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడి మామిడి రైతులకు మంచి ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామని, కర్ణాటకలో రేట్లు ఎక్కువగా ఉన్నాయని రైతులను మభ్యపెడుతున్నారని, నిజానికి కర్ణాటకలో అతి దారుణంగా మండీ ల దగ్గర రెండు రూపాయలకు, ఫ్యాక్టరీల వద్ద నాలుగు రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మామిడి రైతుల బాధలను అర్థం చేసుకొని ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసి సబ్సిడీ కింద నాలుగు రూపాయలు కలిపి ఇవ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి మ్యాంగో ఫల్ప్ మీద జిఎస్టి ని పూర్తిగా తొలగించాలని, జ్యూస్ ల మీద ఐదు శాతానికి జీఎస్టీ తగ్గించాలని కోరామని, మామిడి రైతులకు వందకు వందశాతం కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, వైసిపి నాయకులు తమ ఫ్యాక్టరీల్లో సిండికేట్ గా మారి రైతులను దగా చేస్తూ సమస్యలు సృష్టిస్తూ, వారే ప్రభుత్వం పై బురద చల్లి రైతులను దగా చేసేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు జగన్ రెడ్డి పర్యటనల పేరుతో తిరగడం తప్ప రైతులకు గాని ప్రజలకు కానీ చేసిందేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, కోటయ్య నాయుడు, కళాధర్, పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, రవి నాయుడు, సురేంద్ర పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీకొని మహిళకు తీవ్రగాయాలు.





**రామాపురం, మేజర్‌న్యూస్:** కర్నూలు- చిత్తూరు40 వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం నల్లగుట్టపల్లిపంచాయతీ పరిధిలోనే నర్సరీ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని లక్ష్మీ ప్రసన్న అనే మహిళకు త్రీవ గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి చెందిన స్వామి కారులో కనిగిరి నుంచి రాయవరం వస్తుండగా మార్గమధ్యంలో రాగానే రామాపురం మండలం నల్లగుట్టపల్లి నర్సరీ సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో మహిళకు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం108 వాహనంలో రాయచోటి ప్రభువు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామపురం పోలీసులు తెలిపారు.

## కత్తులతో కొట్లాడుకున్న విద్యార్థులు

**పీలేరు మేజర్ న్యూస్:** రెండు కళాశాలలకు చెందిన విద్యార్థులు శుక్రవాచేసుకున్నారు. నాలుగు రోడ్ల కూడలిలో కత్తులతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి నెట్టిబండ క చెందిన సంతోష్, పీలేరు చెందిన శ్రీధర్ నాయక్ వీరిద్దరూ శ్రీ చైతన్య కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. మరొకకళాశాలకు చెందిన దిలీప్ మస్తాన్, అనే విద్యార్థులు డిగ్రీ చదువుతున్నారు. ఈ రెండు వర్గాల చెందిన విద్యార్థులు ఒకరిపై ఒకరు కత్తులతోదాడులు చేసుకున్నారు. అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీస్ పోలీసులు గమనించి వారందరినీ స్థానిక స్టేషన్ కు తీసుకొచ్చారు . ఘర్షణలు ఎందుకు జరిగాయి ఎలా జరిగాయి అనే విషయాన్ని సీఐ యుగంధర్ విచారిస్తున్నారు.



## చమర్తి ఆధ్వర్యంలో గ్రామాల్లో గంగోత్రి

**(మొదటి పేజీ తరువాయి)**రూరల్ పరిధిలోని కట్టా వారిపల్లి లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం తో పాటు ప్రజలకు త్రాగునీటి బోరు ను కూడా ప్రారంభించి అటు పార్టీ కి ఇటు ప్రజలకు ఒకే సారి ప్రభుత్వం తరుపున సంక్షేమం మరియు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా సమపాళ్లల్లో చూసుకోవడం కూటమి ప్రభుత్వం యొక్క గొప్పతనం అని, అలాగే చేపడుతున్న పథకాలు ప్రజలకు మేలు చేసేందుకే అని,గత ప్రభుత్వం లాగా ఊరిలో త్రాగు నీరు లేకపోయినా మద్యం జోరుగా పారించి దోచుకు తిన్నారని, అందుకే ప్రభుత్వం వచ్చి ఏడాది సందర్భంగా ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రస్తుతం అందుతున్న పాలన గురించి, భవిష్యత్తులో కావలసిన పథకాల గురించి వివరిస్తున్నాం అని ఆయన తెలిపారు.

**కూటమి ప్రభుత్వానికి, జగన్ రాజుకు కృతజ్ఞతలు తెలిపిన కటారు వారిపల్లి గ్రామస్తులు**

ఎన్నో ఏళ్లుగా తాము పడుతున్న నీటి కష్టాలు తీర్చిన కూటమి ప్రభుత్వానికి,చమర్తి జగన్ మోహన్ రాజు కు కట్టావారిపల్లి ప్రజలు మరియు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యను తెలుసుకొని వెంటనే బోరు వేయించి నీటి సమస్య తీర్చినందుకు చాలా ఆనందంగా ఉందని,తమకు మంచి చేసిన కూటమి ప్రభుత్వానికి రాజంపేట



పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తికి రుణపడి ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పారా సుబ్బానాయుడు, బాపనయ్య నాయుడు, రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్ల నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, పోలి చెరువు ప్రెసిడెంట్ నాగినేని నాగేశ్వర్ నాయుడు, దివాకర్ నాయుడు, మేడి కొండు రవి, వరదయ్య గారి పల్లి కేసి సుబ్రహ్మణ్యం, కే సతీష్, ఎంపీటీసీ నాగార్జున, సర్పంచ్ హరి, చిన్న బి, రామయ్య, మహేష్, ప్రకాష్, తమ్మినేని రామ నర్సింహులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ టెక్సమో మల్లికార్జున నాయుడు, వెంకటయ్య, దగ్గుపాటి వెంకటేశ్వర్ల నాయుడు, యువ నాయకులు పరుశురాం నాయుడు, మాచినేని బాలాజీ, రాజశేఖర్, అమ్మినేని సాయి, ప్రశాంత్, దగ్గుపాటి రవి, దగ్గుపాటి శ్రీనివాసులు, సురేంద్ర, కళాధర్, శ్రీనివాసులు, ముల్లగూరి మని, ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# పదవికి పైరవీలు అవసరం లేదు



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్‌బీకష్టపడి పని చేసే కార్యకర్తలకు పైరవీలు అవసరం లేదని, పనిచేసేవాళ్లే పదవులు తీసుకోవాలని, పార్టీ కోసం పనిచేసే ఆసక్తి ఉన్నవారికి, టిడిపిలో కష్టపడుతున్న వారికి మాత్రమే పదవులు దక్కుతాయని, ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేదని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట ఏబి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సుపరిపాలన తొలి అడుగు శిక్షణా శిబిరంలో నియోజకవర్గ అబ్జర్వర్లు భీమినేని చిట్టిబాబు, సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ కిరణ్ కుమార్, మండల అబ్జర్వర్లు వెంకటేశ్వరరాజు, రమణ, సుధాకర్ నాయుడు, రమేష్ తో కలిసి ఆయన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కూల్చడంతో పాలన మొదలు పెడితే, మన ప్రభుత్వం నిర్మించడంతో మొదలుపెట్టిందని, కూల్చడానికి కష్టపడాల్సిన అవసరం లేదని కానీ నిర్మించడానికి చాలా కష్టపడాల్సిన అవసరం ఉందని, అందుకే ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు పేరుతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకొని మరింత మెరుగైన పాలన ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. అలాగే దేశంలోనే అత్యంత టెక్నాలజీ వినియోగించుకుని నడుస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఇక్కడ ఎవరు ఏం చేస్తున్నారో, ఏ కార్యకర్త ఎంత పని చేస్తున్నారో, పార్టీ కోసం ఎవరు కష్టపడుతున్నారు అనేది అధిష్టానానికి అన్ని లెక్కలు ఉన్నాయని, ఎవరో పైరవీ చేస్తే ఎవరికీ పదవులు రావని, కావున పదవుల కోసం ఎవరిని కాకపటాల్సిన అవసరం లేదు కానీ పార్టీ కోసం పని చేయాల్సిన అవసరం అయితే మాత్రం ఎంతో ఉందని ఆయన తెలియజేశారు. తొలి అడుగు పేరుతో ఇంటింటికి వెళ్తున్న ప్రతి కార్యకర్త గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను స్పష్టంగా వివరించాలని, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు పథకాల గురించి తెలియజేయాలని ఆయన సూచించారు. అలాగే తెలుగుదేశం పార్టీకి సంబంధించి ప్రతి నాయకుడు కార్యకర్త కుటుంబ సభ్యుడు తో సమానమని, కావున కలసికట్టుగా పనిచేసి రాజంపేటలో తెలుగుదేశం జెండా ఎగిరేల చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే సంస్థాగతంగా దేశంలోని అత్యంత బలంగా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, కావున సంస్థాగతంగా బాధ్యతలు



స్వీకరించాలనుకున్నవారు తప్పనిసరిగా పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తగా, నిరంతరం పనిచేసే ఆలోచన ఉంటేనే పదవులు తీసుకోవాలని, ఎందుకంటే గ్రామాలలో ప్రజలను కానీ కార్యకర్తలను సమన్వయపరచుకొని ప్రభుత్వ పథకాలను, విధానాలను వారికి తెలియజేయాల్సిన బాధ్యత గ్రామస్థాయి కన్వీనర్లకే ఉంటుందని ఆయన తెలియజేశారు. మహానాడు ను విజయవంతం చేయడంతో అన్నమయ్య డ్యాం పునర్నిర్మానం ప్రకటన మహానాడులోని వెలువడిందని, అలాగే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాజంపేటలో మరింత అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. రాజంపేట నియోజకవర్గంలో క్యాడర్ ఉన్న గెలుపు కు దూరంగా ఉన్న మనం భవిష్యత్తులో టిడిపి జెండా ఎగరవేసి అధిష్టానానికి బహుమతిగా అందించాలని వారు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలతో పాటు, వారి పాలనకు మన పాలన అందుతున్న పథకాలు, భవిష్యత్తులో అందించే పథకాలు అభివృద్ధిపై గ్రామ గ్రామాన ప్రతి ఒక్క కుటుంబానికి అర్థమయ్యే రీతిలో తెలియజేస్తూ వారి సమస్యలను కూడా పరిష్కరించేలా ముందుకు వెళ్లడమే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ చిట్టిబాబు, సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ కిరణ్ కుమార్, మండల అబ్జర్వర్ వెంకటేశ్వరరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అధ్యాపల ప్రతాప్ రాజు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్. టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, డి ఆర్ ఎల్ మని, భానుగోపాల్ రాజు, కళ్ళే రెడ్డప్ప, క్లస్టర్ ఇన్చార్జిలు కొల్లి రెడ్డయ్య నాయుడు, పసుపులేటి ప్రవీణ్ కుమార్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు యూనిట్ ఇన్చార్జీలు క్లస్టర్ ఇన్చార్జీలు బూత్ ఇన్చార్జీలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

సూర్య
www.suryaa.com
శనివారం
5 జులై 2025

## ఇద్దరు తెలుగువీరుల జయంతి నివాళులర్పించిన జనసేన నాయకులు





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు స్థానిక టోల్గేట్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మరియు శివాలయం సెంటర్లో వంగవీటి రాధా చిత్రపటానికి జయంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగినదని జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ప్రాణాన్ని తృణప్రాయంగా త్యజించి తాము నమ్మిన సిద్ధాంతాల కోసం చావుకు ఎదురెళ్ళి పోరాడిన ఇద్దరు తెలుగువీరుల జయంతి సందర్భంగా వారికీవే మానివాళులు ఒకరేమో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భరతమాత దాశ్యశృంఖలాల నుండి విముక్తి కోసం పోరాడిన వీరుడు మరొకరేమో చంపుతారు అని తెలిసి తనప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన ధీరుడు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తో పాటు సీనియర్ నాయకులు పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, రాగిపటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం



**వీరబల్లి, మేజర్ న్యూస్:** వీరబల్లి మండలంల,మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వీరబల్లి ఎస్ఐ నరసింహారెడ్డి అన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదు, తప్పనిసరిగా వాహనదారులు హెల్మెట్ ధరించాలి. డ్రైవింగ్ లైసెన్సులు బండి కాగితాలు కలిగి ఉండాలి. రోడ్డు దాటేటప్పుడు భద్రత పాటించాలి. వాహనాలపై ముగ్గురు వెళ్ళరాదు చట్టానికి విరుద్ధంగా నడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పాఠశాల ప్రహరీ ప్రారంభించిన మంత్రి మండిపల్లి



**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండెం కస్పా నందు గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు నూతనంగా 43.00 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడ, %= ూ% ప్లాంట్ ను ప్రారంభించిన లిరాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలి గారు.. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ హై స్కూల్ నందు ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించి, పిల్లలకు కావలసిన పరికరాలు తన సొంత నిధులతో తెప్పిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో మంత్రి గారి సతీమణి మండిపల్లి హరితమ్మ మంత్రిగారి తమ్ముడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు మండల అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనే వచ్చిన వార్తలో వాస్తవం లేదు : వై వెంకట్ రెడ్డి

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తు గత నెల 30వ తేదీ పదవీ విరమణ చేశానని 12 సంవత్సరాల ఇదే కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ ఎలాంటి అభివృద్ధి చేయలేదుఅని, విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడలేదు అని అధ్యాపకులు పట్ల ఆ మర్యాద గా మాట్లాడలేదని 12 సంవత్సరాల కాలంలో ఎవరితోనూ బదిలీలకు ప్రయత్నం చేయలేదని పై వార్త వచ్చిన విషయం నిజం కాదని వెంకటరెడ్డి తెలిపారు.



## అభివృద్ధి,సంక్షేమానికి చిరునామా కూటమి పాలన

**- మంత్రి చొరవతో టిడిపి కార్యకర్తలకు తగిన గుర్తింపు**

**- సంస్థాగత ఎన్నికల సమావేశంలో పరిశీలకులు పఠాన్ ఖాదర్ ఖాన్**





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,రాయచోటి నియోజకవర్గంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి,స్థానిక శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంస్థాగత ఎన్నికలు,సుపరిపాలన తొలి అడుగులో భాగంగా రాయచోటి పరిశీలకుడు,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి రాయచోటి నియోజక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఆరు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు.ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,పార్టీ బలోపేతం మరియు రాయచోటి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యం గురించి చర్చించారు.కూటమి ప్రభుత్వం ప్రజల్లో అభివృద్ధిని తీసుకెళ్ళి, తెలుగుదేశం పార్టీని ప్రజల హృదయాల్లో నిలిపేలా కృషిచేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.పార్టీ నిర్వహిస్తున్న సుపరిపాలన వార్షిక కార్యక్రమంలో భాగంగా జరిగింది.అన్నిసామాజిక వర్గాలకు వర్గాలక తీతంగా అందుబాటులో ఉండే పార్టీగా తెలుగుదేశం పార్టీ కొనసాగు తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు వెంగళరావు,మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,గాజుల ఖాదర్ బాషా,ఆనంద రెడ్డి,సురేంద్ర యాదవ్,రెడ్డి శేఖర్,అయూబ్ బాషా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులతో ఆరోగ్య పరిరక్షణ



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోడు నియోజకవర్గం లోని చిన్నమండం మండలం చాకిబండ యూనిట్ పరిధిలో మల్లూరు గ్రామ సచివాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎంటి లు పద్మావతి, శ్రీనివాసులు, వాల్యూ చైన్ చంద్రశేఖర్ ఆర్ ఎస్ కె ఇన్చార్జ్ తన్మయ్య , చిన్నరెడ్డాన్న, పాల్గొన్నారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయల వినియోగం వల్ల కలిగే లాభాలను తెలియజేశారు. రసాయన ఎరువులు, పురుగుమందులు లేని ప్రకృతి వ్యవసాయ విధానంలో పండే కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఇవి తినడం వల్ల శరీరానికి రోగనిరోధక శక్తి పెరిగి, పౌష్టికాహారం అందుతుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయల ద్వారా తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు వస్తాయని, రైతులకు అధిక లాభాలు లభిస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను ప్రాధాన్యంగా వినియోగించుకోవాలన్నారు. దీని ద్వారా పర్యావరణానికి మేలు, మనకు ఆరోగ్యానికి మేలు కలిగిస్తుందని సూచించారు. స్థానికంగా పండిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తేవడానికి ఈ స్టాల్ ఏర్పాటు చేయబడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ అరుణ, కమ్యూనికేషన్ ఇంటెన్ వీణ, లిఖిత,మోడల్ మేకర్ చలపతి నాయుడు, డిజిటల్ మల్లయ్య, కిరణ, ,రామాంజు,రఘు, సరళ, వెంకట రామి రెడ్డి,మరియు రైతులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ





**సంబేపల్లి మేజర్ న్యూస్:** సంబేపల్లి మండలం మూటకట్లలోని శివ సాయి ఆలయంలో శుక్రవారం బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మేళతాళాల నడుమ అమ్మవారి నామస్మరణలతో బోనాల పండుగ కన్నుల పండుగగా జరిగింది. ఆలయంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి భక్తిపూర్వకంగా మొట్టమొదటి బోనాల పండుగ జరుపుకొన్నారు. శ్రీ వేంకట శివ సాయి దేవస్థానం ప్రాంగణం భక్త జన సందోహంతో కళకళలాడింది. ఆలయంలో తొలిసారి బోనాల పండుగ ఎంతో ఘనంగా మహిళలు జరుపుకొన్నారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి అభిషేకం నిర్వహించగా, అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు సంప్రదాయ బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు కోసం పూజలు చేశారు. పాల పొంగళ్ళు అమ్మవారికి బోనాలుగా సమర్పించారు . అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ



**చిన్నమండెం మేజర్ న్యూస్:** మండలంలోని కేశాపురం గ్రామం, రెడ్డివారిపల్లెకు రాయచోటి–మదనపల్లి జాతీయ రహదారి నుండి రెడ్డివారిపల్లె వరకు రూ. 60.00 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణకు భూమిపూజ చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి మండిపల్లి హరితమ్మ ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు గ్రామ టిడిపి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రెడ్డివారిపల్లెలోనే కమ్మెళ్ల. రెడ్డన్న ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లి ఆయన చిన్న తేనేటి విందులో పాల్గొన్న మంత్రి.

## డోర్ టు డోర్ కార్యక్రమంలో మంత్రికి ఘన స్వాగతం పలికిన కేశాపురం గ్రామ ప్రజలు

**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండెం మండలం, కేశాపురం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తర్వాత గ్రామంలోని ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను, అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల, కేశపురం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
శనివారం
5 జూలై 2025

# పుల్లంపేట మండలంలో సుపరిపాలనకు తొలి అడుగు





**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపనంద రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలకు తక్షణ పరిష్కారం చేయవలసిందిగా మండల అధికారులకు తెలియజేస్తూ,కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనకు తొలిఅడుగు డోర్ టు డోర్ కార్యక్రమం పుల్లంపేట మండలం లో అనంతయ్య గారి పల్లి, పివిజి పల్లి, కొట్టాలపల్లి, యు అగ్రహారం, దండ్లోపల్లి, కోనయ్య గారి పల్లి, కొత్తపేట, రాచపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, జనరల్ సెక్రెటరీ పోలి జగదీశ్వర్ రెడ్డి మాజీ అధ్యక్షులు పోలూరు కృష్ణమనాయుడు, ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, లింగుట్ల వెంకటరమణ నాయుడు,నారాయణ నాయుడు, లింగుట్ల అశోక్, మారోతు మల్లి ఆదినారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆకేపాటి సుధాకర్ రెడ్డి, చవన అంజి, లక్ష్మీకర్‌రెడ్డి,కుప్పాల రామకృష్ణ, మల్లికార్జున, కొండేటి చెంగయ్య బీ.సీ నాయకులుచిన్నంశివయ్య,భీమిశెట్టినారాయణ,సుధాకర్ రాజు,సీనియర్‌నాయకులుసంజీవ్‌గాంధీనాయుడు, తెలుగు మహిళ సౌభాగ్యవతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మిట్స్ కళాశాల విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు గల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు మరియు మిట్స్ ఐఈఈఈ స్టూడెంట్ చాప్టరుతో కలిసి బ్లాక్‌బెర్రీ లిమిటెడ్ అభివృద్ధి చేసిన కమర్షియల్ రియల్ టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్ అయిన క్యూయెన్‌ఎక్స్ ఆధారిత ఎంబెడెడ్ రియల్ టైమ్ సిస్టమ్స్ (ఆర్టీఓఎస్)పై శుక్రవారం స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. మిట్స్ పాఠ్యాంశాల్లో క్యూయెన్‌ఎక్స్ ఆధారిత ఎంబెడెడ్ రియల్ టైమ్ ఆపరేటింగ్ స్టీములను అమలు చేయడానికి కళాశాలపై స్వేర్ టెక్నాలజీస్‌తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.ఈ కార్యక్రమంలో స్వేర్ టెక్నాలజీస్ సీఈఓ శ్రీనివాస్ రాజు, క్యూయెన్ ఎక్స్ ఎవ్రీవేర్ డైరెక్టర్ ఎం.దశరథ్ స్వేర్ టెక్నాలజీస్ సిస్టమ్స్ అనలిస్ట్ మధుసుధనలు ఈ కార్యక్రమానికిహాజరయ్యారు.ముందుగా శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ ఎంబెడెడ్ సిస్టమ్స్ ప్రపంచంలో రియల్-టైమ్ పనితీరు,భద్రత, విశ్వసనీయత మాడ్యులారిటీ చాలా ముఖ్యమైనవి అని అన్నారు. క్యూయెన్ ఎక్స్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ అభివృద్ధి చేసిన క్యూయెన్‌ఎక్స్ రియల్-టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్ (ఆర్టీఓఎస్),ఆటోమోటివ్,మెడికల్,ఇండస్ట్రియల్ ఆటోమేషన్,ఏరోస్పేస్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమలలో ఎంబెడెడ్ అప్లికేషన్‌ల కోసం విస్తృతంగా స్వీకరించ బడిన ప్లాట్‌ఫామ్ అనిఅన్నారు.ఎంబెడెడ్‌రియల్-టైమ్ సిస్టమ్‌లను అభివృద్ధి చేయడానికి క్యూయెన్‌ఎక్స్ ను ప్రాధాన్యత ఎంపికగా చేసే ముఖ్య ప్రయోజనాలు క్రింద ఇవ్వబడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రామనాథన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.కుమార్ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పించిన విప్ శ్రీధర్,కూడా చైర్మన్ రూపనంద్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు.ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య పోరాటంలో అమోఘ పాత్ర పోషించారు. ఆయన రవి అస్తమించని బ్రిటిష్ పాలనను ఎదిరించి, ఆదివాసీల హక్కుల కోసం తన ప్రాణా లను అర్పించారు.ఇలాంటివీరుడిజయంతి మనం దరికీ గర్వకా రణం. నేటి యువత అల్లూరి త్యాగం,దేశభక్తి స్ఫూర్తిగా తీసుకోవాలి," అని తెలిపారు ప్రభుత్వ విప్ శ్రీధర్ మాట్లాడుతూ అల్లూరి సీతారా మరాజు మన్నెం ప్రజల




కోసం అహర్నిశలు శ్రమించారు. భరతమాత దాస్య సంకనాలు పెంచడానికి ప్రాణాలు సైతంఅర్పించారు.ఆయన్ని గుర్తుచేసుకోవడం అంటే భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని మళ్లీ ప్రేరేపించుకోవడం. ఆయన ఆశయాలను నేటి తరం యువతకు చేరవేయడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అల్లూరి జీవితం మరియు ఉద్యమాన్ని స్మరించుకున్నారు. ప్రాంగణమంతా "అల్లూరి సీతారామరాజు అమర్ రహే" నినాదాలతో మార్మోగింది.

## మహతి కళాశాలలో జంతు పరిశోధన నైతికతపై జాతీయ సదస్సు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణం సమీపంలోని సిటీఎం వద్ద గల మహతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (అటానమస్)లో జంతు పరిశోధనలో నైతిక అంశాలు మరియు సంక్షేమ సాధనలు అనే అంశంపై శుక్రవారం జాతీయస్థాయి సదస్సు ఘనంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా 323 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.సదస్సును ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కె.ప్రకాష్ రెడ్డి మరియు సీసీఎస్ఈఏ ప్రతినిధి డాక్టర్ ఈశ్వర్ టోనీ సంయుక్తంగా ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా మహతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ బి.అమరనాథ్ రెడ్డి మరియు వైస్ చైర్ పర్సన్ డాక్టర్ మహతి పాల్గొన్నారు.వారు పరిశోధన నాణ్యతకు నైతికత ప్రధానమని పేర్కొన్నారు. వక్తలుగా డాక్టర్ ఈశ్వర్ టోనీ జంతు సంక్షేమంపై డాక్టర్.సోమశేఖర్ రెడ్డి 3ఆర్ సూత్రాలు,ప్రత్యామ్నాయ పద్ధతులపై,డాక్టర్ హస్సాన్ సాహెబ్ నైతిక సవాళ్లను ప్రాక్టికల్గా ఎలా ఎదుర్కోవాలో మరియు డాక్టర్ వినోద్ నెల్సన్ మహతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో లభించే ఆధునిక పరిశోధనా వసతులపై సమగ్రంగా వివరణ ఇచ్చారు.ఈ సదస్సు అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులకు జంతు పరిశోధనలో నైతికత మరియు ఉత్తమ ఆచరణలపై అవగాహన కలిగించే వేదికగా నిలిచింది.

# వైద్య వృత్తి ఎంచుకోవడం మంచి నిర్ణయం

పూర్వ విద్యార్థిని నీ సన్మానించిన ప్రిన్సిపాల్

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 2021 విద్యాసంవత్సరములో బైపిసిలో 885 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన టీ కావ్య అనే విద్యార్థిని ఎంబీబీఎస్‌లో తప్పకుండా సీటు సాధించాలనే దృఢసంకల్పముతో రెండుసంవత్సరాలపాటు నిరంతరాయముగా చదివి కడప రిమ్స్‌లో ఎంబీబీఎస్‌లో చేయడం పట్ల రాజంపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి రమణ రాజు కావ్య ను మెమెంటోతోసత్కరించారు. ఈ సంద ర్భంగా కావ్య మాట్లాడుతూ మీరందరు కూడా చక్కగాశ్రద్ధతోచదివివైద్యవృత్తిలో చేరాలని, మన కళాశాలకు మంచి గౌరవం తేవాలని విద్యార్థులను కోరారు.ఈ సందర్భంగా



కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి రమణ రాజు మాట్లాడుతూ పేదలకు సేవ చేయడానికే వైద్యవృత్తి ఒక గొప్ప అవకాశం అని కావ్య లాగానేమీరుకూడాచాలామంది భవి ష్యత్తులోవైద్యవృత్తినిచేపట్టాలని ఆకాంక్షించారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటలోని ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతమాత బానిస సంకెళ్లను త్రెంపుటకు ఆంగ్లేయూలనెదిరించినధీరుడు,తన జీవితాన్ని దేశమాత స్వేచ్ఛ కోసం సమర్పణ చేసిన మన్యం వీరుడు,అణువణువునా దేశభక్తినీ, ఆత్మ లోని జీవశక్తిని నింపుకొన్న అరివీర భయంకరుడు.. ఆంగ్లేయుల తూటాలకు ఎదురు నిలిచి బాణమై నిలిచిన రుద్రుడు శ్రీ అల్లూరిసీతారామరాజుజయంతి సందర్భంగా వారికి వినమ్ర నమస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మధ్య రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి యాదవ్ బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ బిజెపి మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం గిరీష్ బీజేపీ నాయకులు తోట నగేష్ పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతిఇంట సంతోషాల సంబరం

### ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హర్షం – కోళ్లబైలులో అట్టహాసంగా సుపరిపాలనలో తొలి అడుగు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు పాలన దేశానికే ఆదర్శనీయమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసించారు.కోళ్లబైలు-1 నందు శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఇంచార్జి రాటకొండ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ముందుగా రాటకొండ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు జహ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దిగ్విజయంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇచ్చిన మాటప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నా మన్నారు.గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేసిందన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్నారన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నా మన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు,తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు,అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తూఅన్నివర్గాలకుఅండగా నిలుస్తున్నామన్నారు. ఇకపోతే మదనపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకుశ్రీకారం చుట్టమన్నారు.మౌలిక సదుపాయాలు కల్పనకు కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.కోళ్లబైలుపంచాయతీ గత పాలనలో నిర్లక్ష్యానికి గురైందని,తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సిసి రోడ్లు,మురుగునీటి కాలువలు,వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందన్నారు.రాబోయే నాలుగు సంవత్సరాలలో ప్రజలకుమరింతమంచిచేస్తామనిఆయనస్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పరి శీలకులు గురుమూర్తి గౌడ్,సురేష్ రాజు,చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, డి.రమేష్ రెడ్డి,మోహన్ రెడ్డి,రెడ్డి రాయల్,చల్లా చలపతి,ఉపసర్పంచ్‌శ్రీనాథ్,బోనాసిజాన్ బాబు, యర్రబల్లి వెంకటరమణారెడ్డి,కంచర్ల మల్లికార్జున నాయుడు,డ్యాన్స్ రెడ్డెప్ప,బీదం గురునాథ్ యాదవ్,జెసిబి మధు,మడితం రమణ,నవీన్ చౌదరి,జీవి నాయుడు,అంజి,హొటల్ శంకర,నాయిబ్రాహ్మణ సంఘం మంజునాథ్ మరియు పెద్దఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

– ఎంపీడీవో కృష్ణవేణి పిలుపు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారమే ఎజెండాగా తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట మండలం సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది.శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో కృష్ణవేణి ప్రారంభించారు.మండల అధ్యక్షులు ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ సభను ఉద్దేశించి ప్రసంగంతో ప్రారంభించారు. జడ్పిటిసి రామచంద్రయ్య యాదవును సభా వేదికపై ఆహ్వానించారు.ఈ సందర్భంగా జడ్పిటిసి రామచంద్రయ్య.అలాగే తహసిల్దార్ బాబాజాన్ మాట్లాడుతూ రైతులకు రీ సర్వేలో భాగంగా ఒక సర్వే నెంబర్లు 15 ఎకరాలు భూమి ఉందనుకో అదే నెంబర్లో జాయింట్ భాగాలు ఉంటాయని,ఆ జాయింట్ భాగాలకి ఒకటే ఎల్.సి నెంబర్లు ఉండడంతో ఆ నెంబర్లో ఉన్నవారు అందరికీ 15 ఎకరాలు ఉన్నట్లు చూపించడంతో ప్రభుత్వ పథకాలకి కొందరు దూరమవుతున్నారని,అలాగే భూ సమస్యలు వస్తున్నాయన్నారు.అందుకుగాను రీసర్వేలో ఒకే నెంబర్లో జాయింట్ నెంబర్లు ఉన్నవారు అందరూ వచ్చి రీ సర్వే చేయించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.వైస్ ఎంపీపీ ఖాదర్ వలి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా గోకుల్ షెడ్లకు నిర్మించుకునేందుకు అర్హతలు ఉన్న చాలామంది నమోదు చేసుకున్న కూటమి నాయకులు వాళ్లకు కావాల్సినవారి పేర్లు నమోదు చేసుకుంటున్నారని ప్రశ్నించగా,ఆ మాటకు సమాధానం ఎవరు చెప్పలేకపోయారు.అలాగే.ఎంపీడీవో కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒక్కసారినిర్వహించేమండలసర్వసభ్య సమావేశానికి వచ్చినప్పుడు ప్రతి శాఖకు చెందిన వాళ్లు మూడు రోజులు ముందే నివేదిక సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్,హౌసింగ్ ఏఈ లావణ్య,ఎంపీటీసీలు సుబ్బయ్య నాయుడు,రామ సుబ్బారెడ్డి,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం



**రామాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని గోపగుడిపల్లి గ్రామ సచివాలయ ఉద్యోగులు శుక్రవారం బదిలీ వెళుతున్న సచివాలయం ఉద్యోగాలను ఆ గ్రామ సర్పంచ్ ముంగర సరోజమ్మ ఆమె భర్త ముందర సుబ్బయ్య లు వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మాన కార్యక్రమం చేశారు.5 సంవత్సరాలు కాలం పూర్తి చేసుకున్న సచివాలయ ఉద్యోగులకు ఘనంగా గ్రామ నాయకులు గ్రామ ప్రజలు వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ బలరాం వెంకట్రామరాజు రామంజులు చెన్నా రాయుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవలకు నిలువెత్తు నిదర్శనం ఎంపీ ఆనందన్

– చైతన్య చిన్నారుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సమాజసేవలకు నిలువెత్తు ప్రతిరూపం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎంపీ ఆనందన్ అని పలువురి కిటబునిచ్చారు.శుక్రవారం చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ మహావృక్షాన్ని స్థాపించిన ఎంపీ ఆనందన్ అంచెలంచలుగా మానవతా దృక్పథంతో,ఆలోచన వెలుగుతే ఆచరణే వెలిగించు అనే నినాదంతో 2002లో సంస్థల స్థాపించి గ్రామీణ ప్రాంతాల్లో విద్యా,వైద్యం,ఆరోగ్యం పర్యావరణ కార్యక్రమాలు చేపట్టి 2009 జనవరి 17వ తేదీన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు.ఐదుమంది పిల్లలతో మొదలైన ఈ ప్రస్థానం నేడు 460 మంది పిల్లలు బయటికి వెళ్లి స్వయంకృషితో జీవిస్తున్నారు.పదిమంది ఆడపిల్లలకు వివాహం జరిపించి పుట్టినిల్లు సారెను అందిస్తున్నారు.2016లో ముత్తు ఆంగ్లమాధ్యమ పాఠశాల ద్వారా వీధి బాలలకు నిరాధారణ గురైన పిల్లలకు ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నారు. 2020లో ఆనంద వృద్ధాశ్రమం ద్వారా అలసిన వృద్ధులను చేరదీసి వారి యొక్క ఆలనా పాలన చూసి తదనంతరం వారికి చివరి వీడ్కోలు కూడా పలుకుతున్నారు.ఈనాడు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు వందమంది పిల్లలు,10 మంది వృద్ధులు, ఉపాధ్యాయ బృందానికి ఉపాధ్యాయేతర బృందానికి వృద్ధాశ్రమ సిబ్బందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవస్థాపకులు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణచరణ్, ట్రెజర్ పట్నం గిరిజమ్మాల్,ఉపాధ్యాయుల బృందం ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు.అనంతరం పిల్లలకు పుస్తకాలు,స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తు అంగ్ల మాద్యమ పాఠశాల సిబ్బంది పిల్లలు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులతో ఆరోగ్య పరిరక్షణ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోడు నియోజకవర్గంలోని చిన్నవ ండం మండలం చాకిబండ యూనిట్ పరిధిలో మల్లూరు గ్రామ సచివాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ఎంటిలు పద్మావతి, శ్రీనివాసులు, వాల్యూ చైన్ చంద్రశేఖర్ ఆర్ ఎస్ కె ఇన్‌చార్జ్‌తన్మయ్య ,చిన్నరెడ్డాన్న, పాల్గొన్నారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయల వినియోగం వల్ల కలిగే లాభాలను తెలియజేశారు. రసాయన ఎరువులు, పురుగుమందులు లేని ప్రకృతి వ్యవసాయ విధానంలో పండే కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఇవి తినడం వల్ల శరీరానికి రోగనిరోధక శక్తి పెరిగి, పౌష్టికాహారం అందుతుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించినకూరగాయలద్వారా తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు వస్తాయని, రైతులకు అధిక లాభాలు లభిస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను ప్రాధాన్యంగా వినియోగించుకోవాలన్నారు. దీని ద్వారా పర్యావరణానికి మేలు, మనకు ఆరోగ్యానికి మేలుకలిగిస్తుందని సూచించారు. స్థానికంగా పండినప్రకృతివ్యవసాయఉత్పత్తులను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తేవడానికి ఈ స్టాల్ ఏర్పాటు చేయబడిందని నిర్వాహకులుతెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ అరుణ, కమ్యూనికేషన్ ఇంటెన్ వీణ, లిఖిత,మోడల్ మేకర్ చలపతి నాయు డు, డిజిటల్ మల్లయ్య, కిరణ, ,రామాంజు,రఘు, సరళ, వెంకట రామి రెడ్డి,మరియు రైతులు పాల్గొన్నారు.



# సమాజ భాగస్వామ్యంతోనే డెంగీ నియంత్రణ సాధ్యం

– డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : సమాజ భాగస్వామ్యంతోనే డెంగీ నియంత్రణసాధ్యమౌతుందనిడిఎంఅండ్‌హెచ్ఓడాక్టర్ లక్ష్మీ నరసయ్య అన్నారు. డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లోభాగంగా శుక్రవారం డీఎం హెచ్ఓ మదనపల్లె అర్బన్ పరిధిలోని త్యాగరాజవీధి,దొంతివీధి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించి వైద్యాధికారులు జిలాన్,సాల్మన్లతోసమీక్షనిర్వహించారు.అనంతరండెంగీ వ్యతిరేక మాసోత్సవాల బ్యానరును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఎమ్ హెచ్ఓ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి శుక్రవారం ఫ్రైడ్-డ్రైడే పాటించాలని,దోమతెరలు వాడాలని,కిటికీలకు మెష్ కొట్టించుకోవాలని సూచించారు.జ్వరాలు వస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చికిత్స చేయించుకోవాలన్నారు.అలాగే ప్రధానమంత్రి టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమం అమలుపై ఆరాతీశారు.కార్యక్రమంలోయు.పిహెచ్‌సీడిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీ సర్ మహమ్మద్‌రఫీ,సబ్‌యూనిట్‌అధికారిఖలీల్,సూపర్వైజర్‌మహి,టిబి ప ర్య వేక్షకులుప్రభాకర్,డిఈఓభాస్కర్,ఫార్మసిస్ట్,స్టాఫ్‌నర్సులు,సిబ్బంది పాల్గొన్నారు.

# “పంచాయతీ కార్యదర్శి పై జే.సీ.ఆర్.ఫైర్..

సచివాలయానికి తాళం వేస్తావా! ఎవడబ్బ సొత్తు?



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** గ్రామ సచివాలయానికి తాళం వేస్తావా ఎవడబ్బ సొత్తని తాళం వేశావని సదరు కార్యదర్శి పై తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలోని టిడిపి నాయకుడు శివకుమార్ నాయుడు గ్రామ సమస్యపై ఎవరిని అడిగినా సమాధానంలేకపోగా సచివాలయానికి వెళ్లి చూడగా తాళం వేసి ఉండడంతో ఎంపీడీవో కార్యాలయం వద్ద జయ చంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. ఆయన వెంటనే కార్యదర్శి పిలిపించి పై విధంగా స్పందించారు. ప్రజలకు సేవ చేయడానికి అధికారులు స్పందించాలని అలాంటిది స్పందించకపోగా సచివాలయానికి తాళం వేసి వెళ్లే హక్కు నీకు ఎవరిచ్చారని గద్దించాడు. సదరు కార్యదర్శి నీళ్లు నమ్మడం తన వంతు అయింది. ఆయన వెంటనే ఎంపీడీవో థామస్ రాజాకు సచివాలయాల హాజరు, అధికారుల పనితీరుపై నిఘాపెంచాలనిపనిచేయునిఅధికారులపైకఠినంగా వ్యవహరించాలని ప్రజాసేవచేయనిఅధికారులుమాకుఅవసరం లేదని ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమని ప్రతి అధికారి తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు.

# ప్రశాంత వాతావరణ నడుమ మొహరం పండుగను నిర్వహించాలి



**కె.వి.పల్లి మేజర్‌న్యూస్ :** కె.వి పల్లి మండలంలోనిమసీదులనుఎస్ఐ. వి.చిన్న రెడ్డప్ప సందర్శించారు. మొహరం పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయసంఘటనలుజరగకుండా కట్టిదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ప్రశాంత వాతావరణ నడుమ మొహరం పండుగను నిర్వహించాలని మసీదు పెద్దలకు కె.వి పల్లి ఎస్ఐ వి. చిన్న రెడ్డప్ప తెలిపారు.

# బుద్ధుని కొండలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాదులను శిక్షించాలి

పోలీసులు నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి – భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు



**కలకడ, మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా ,మదనపల్లి మండలం, అంకిశెట్టిపల్లి పంచాయతీలోని బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహాలపై పలుమార్లుగా దాడులకు పాల్పడుతున్న ఉన్మాదులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పీలేరులో బాస్ కార్యాల యంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశావళితో కలిసి బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ మదనపల్లిలోని బుద్ధుని కొండను మానవ వికాస కేంద్రంగా గొప్ప ఆధ్యాత్మిక చైతన్య కేంద్రంగా రూపొందించాలని ఉన్నతాశయంతో బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఎన్నో వ్యయప్రయాశాలకూర్చిబుద్ధునికొండలో ఒక్కొక్కటిగానిర్మాణాలు చేస్తుంటే, కొంతమంది ఉన్మాదులు ఒక్కొక్కటిగా ధ్వంసం చేస్తూ వస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా మూడు బుద్ధుని విగ్రహాలను ధ్వంసం చేశారని,ఇప్పుడు మరలా గత రెండు రోజుల క్రితం బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహం తల నరికి చేతిలో పెట్టి విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేసిన ఉన్మాదులను పోలీసులు గుర్తించాలని,గతంలో ఎలాంటి పటిష్టమైన చర్యలు పోలీసు వారు చేపట్టకపోవడం వల్ల మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్నాయని వారు వాపోయారు. గతంలో బుద్ధుని కొండపై జరిగిన దాడుల పట్ల పోలీసుల చర్యలు పటిష్టంగా లేకపోవడం వల్ల దుండగులను గుర్తించకపోవడం వల్ల, ఇలాంటి చర్యలు పునరావృతం అవుతున్నాయని, ఇప్పటికైనా పోలీస్‌డిపార్ట్మెంట్‌తక్షణమేస్పందించి అంకి శెట్టిపల్లి మాజీ సర్పంచ్ శరత్ రెడ్డినీ అతని అనుచరులను, అదేగ్రామానికిచెందినబిజెపి నాయకుడు రాజన్నను అతనికి సన్నిహితంగా ఉండే ఆర్ఎస్ఎస్ వారిని విచారిస్తే దోషులు బయటపడతారని తెలిపారు. పోలీసులుఈవిషయం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఈ విషయం ప్రపంచంలో ఉన్న బుద్దిస్టులకు అందరికీ సమాచారం వెళుతుందని,రాష్ట్రవ్యాప్తంగా బుద్ధిస్ట్ సంఘాలన్నీ కూడా మదనపల్లి లో ఉన్న బుద్ధుని కొండని సందర్శించే పరిస్థితి ఉందని ఇది రాష్ట్ర స్థాయి సమస్యగా మారబోతుందని వీరు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ఆరుమడకల నాగరాజ, గుండ్లూరు రవీంద్ర, పల్లిపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య ఆటో యూనియన్ నాయకులు నంద్యాల రామచంద్ర, హరి ప్రసాద్ ,షేక్ సలీమ్, చింతపర్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం : పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటలోని పాత బస్టాండ్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి ఆధ్వర్యంలో సీనియర్ లయన్ మాలేపాటి రామకృష్ణ నాయుడు ఆర్థిక సహకారంతో ప్రజలకు చికెనుతో కూడిన భోజనాన్ని వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ గ్లోబల్ ఎక్స్టెన్షన్ టీం జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేద ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని ముఖ్యంగా అన్నదానం చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని పేద ప్రజలకు ఎక్కడ ఏ అవసరం ఉన్న లయన్స్ క్లబ్ సేవ చేయడంలో ముందుంటుందనివారుఅన్నారుకార్యక్రమంలో జోన్ చైర్మన్ మాజీ అధ్యక్షులు ఆర్ వెంకట సుబ్బయ్య నాయుడు ,లయన్ నరసింహరాజు పాల్గొన్నారు.



# ఆరోపణలపై వివరణ ఇచ్చిన ఆర్యవైశ్య సంఘం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయంలో ఆర్యవైశ్య సంఘం సమావేశమై సంఘం మీద కొందరు వైశ్యులు చేసిన ఆరోపణలు అవగాహన లోపంతో చేసినవని కమిటీ ఖండించడమైనది. ఆలయ నిర్మాణం గురించి,ఉత్సవ మండపం గురించి, నిధుల గురించి,వారికి ఎలాంటి అవగాహన లేదని తెలియజేయడమైనది. సంఘం ప్రతినెలలో జరుగు సమావేశాల్లో జమా ఖర్చులు తెలియజేస్తారని మరియు సంవత్సరమునకు రెండు మార్లు గ్రామము లోని ఆర్యవైశ్యులందరికీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి జమా ఖర్చుల గురించి నిర్మాణాల గురించి తెలియజేయదురని వివరించినారు. ఆర్య వైశ్యులు ఎవరికైనా ఏదైనా సందేహము ఉన్నచో దేవస్థానం వద్దకు వచ్చి జమా ఖర్చు పద్దులు చూసుకొని వచ్చును. అవగాహన లోపంతో అనవసరంగా సంఘం మీద అపవాదు వేయకండి అని కోరడమైనది. సంఘములో అధ్యక్షుని నియామకము, కమిటీల నియామకము గత 120 సంవత్సరములుగా గ్రామ పెద్దలు సలహా సంఘం మాజీ అధ్యక్షులు సభ్యులను సమావేశపరిచి వారిలో అనుభవజ్ఞులనుఒకరినిఅధ్యక్షునిగా నియమిస్తారు, ఇది ఈ ఊరి సంప్రదాయము. దానిని అందరూ గౌరవించు చున్నారు. ఆరోపణలు చేసేవారు పూర్తి అవగాహనతో నడుచుకొనగలరని ఆశిస్తున్నాము. ఈసమావేశమునకుగౌరవసలహాఅధ్యక్షులు కొప్పరపునరసింహులు, సుందరరాజ, మాజీ అధ్యక్షులు పార్థసారధి,ప్రస్తుతఅధ్యక్షులుగునిశెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శి చలపాటి హరినాథ్,కోశాధికారి , కేవివి సత్యనారాయణ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ కలపాటి శ్రీధర్,దేవస్థాన అధ్యక్షులు కామిశెట్టి బాలాజీ,మరియు మిగిలిన పాలకవర్గ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.



# మన్యం వీరుడికి నివాళులర్పించిన మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మన్యం వీరుడు సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంజీ రోడ్డులో గలఅల్లూరిసీతారామరాజువిగ్రహానికి పూలమాలలు వేసి ఆయన స్మృతిని స్మరిం చుకున్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ మెహతాజ్ బేగం పాల్గొని సీతారామరాజు వంటి వీరులు అందించిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు.



బ్రిటిష్ వలస పాలనలో ఆంధ్రప్రదేశ్ గిరిజనుల కోసం పోరాడిన ఆయన జీవితం ప్రతి పౌరుడికి ప్రేరణగానిలవాలనిఆమెపేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు యువతలో దేశభక్తి సమాజసేవ పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరంఉందని కూడాతెలిపారు.మన్యం ప్రాంతం లోని పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని మన్యం వీరుడిస్మరణలో నిమగ్నమయ్యారు.సీతారామరాజుఆశయాలే మన కుమార్గదర్శకంకావాలనిసమూహం పేర్కొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి మహోజ్వల శక్తి

▪ మన్యం వీరుడు అల్లూరి దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి ▪ డిఆర్ఓ మధుసూదన్ రావు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లో లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు యువజన సర్వీసుల శాఖ, స్టెప్ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి డిఆర్ఓ మధుసూదన్ రావు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యంవీరుడుఅల్లూరిస్వాతంత్ర్యంకోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమా యకులకు అండగా నిలిచి బ్రిటీషు సామ్రాజ్యమనే మహా



శక్తిని ఢీకొన్నాడని, ఆయన చూపిన ధైర్యం తెగువ భావితరాలకుఆదర్శంకావాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ సీఈఓ సాయి గ్రేస్ లీ , మేనేజర్ వివి సుబ్బరాయుడు, డిఇఒ సుబ్రహ్మణ్యం,ఏపీటూరిజం అధికారి నాగభూషణం వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాపుసామాజిక వర్గంలో వేగుచుక్క వంగవీటి రంగా

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ప్రశంసలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వంగవీటి రంగాకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెను సంచలన నాయకుడుగా పేరు ప్రఖ్యాతులు సాధించుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందారని జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా మదనపల్లి స్థానిక కృష్ణదేవరాయల కూడలి నందు మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు హాజరై నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల పాలిట పెన్నిధి మోహన రంగా అని కొనియాడారు. అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు.నిత్యం ప్రజా పోరాటాల్లో ఉండేవారు.అమరులైన మహావీరుడు వంగవీటి మోహన్ రంగాకు నివాళులర్పించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయ కుమార్,మునిగోపాలకృష్ణ,అమర నారాయణ,లీలాకర్,జగదీష్,కుమార్,విజయకట్ట తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం...

దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో 2047 విజన్ డాక్యుమెంట్ పైఅధికారులతోసమీక్షసమావేశం నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికలు తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధికి కీలకం కానున్నదని అధికార యంత్రాంగం ఈ ప్రణాళిక సర్వేలోసమస్యల పై దృష్టి సారించి స్థానిక ప్రజల బంగారు భవిష్యత్తుకు సహకరించాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్య కారణంగా వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గంలో రైతులకు సాగునీరు, ప్రాసెసింగ్ యూనిట్, హార్టికల్చర్, ఆక్వా, సిరి కల్చర్, ఆధునిక వ్యవసాయం, మార్కెట్ యార్డుల నిర్మాణం, కూలీలకు నిరంతర ఉపాధికి మైనింగ్, క్వారీల ఏర్పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు స్కిల్ డెవలప్మెంట్, స్థానికంగా ఉపాధికి పారిశ్రామిక వాడలు ఏర్పాటు, నిరంతర విద్యుత్ తో పాటు సోలార్ విద్యుత్ పై దృష్టి, మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలతో స్వయం ఉపాధి, రోడ్లు కనెక్టివిటీ, గ్రామాల్లో తాగునీరు, నీరు, అడవుల తో పర్యావరణ సంరక్షణ, వీధిలైట్లు, పారిశుద్ధ్యంసమస్యలపైఅధ్యయనం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో భాగంగా ప్రతికుటుంబానికిఇంటి స్థలంతో పాటు పక్కాఇల్లు, తాగునీరు, డ్రైనేజీ,నాణ్యమైన విద్య, ఆధునిక వైద్యం, నిరంతర ఉపాధి అవకాశాలు ఏర్పాటుకు 2047విజన్ డాక్యుమెంట్ ద్వారా లబ్ది చేకూరుతుందని అధికార యంత్రాంగం ప్రతి సమస్యను గుర్తించి ఈ విజన్ డాక్యుమెంట్ కు సహకరించాలన్నారు.ఈ విజన్ డాక్యుమెంటేషన్ ద్వారా తంబళ్లపల్లె నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నానని నిష్పక్షపాతంగా డాక్యుమెం టేషన్ కు సహకరించి 2047 వికసిద్భారత్, స్వర్ణాంధ్ర సాధనకు కలిసి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి, సురేంద్ర, వినోద్ కుమార్, మంజునాథ్, సుజాత, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్న్యూస్:** అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఆర్అండ్బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్న మయ్య జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నమయ్య జిల్లా టిడిపి సీనియర్ నాయకులు బి. శ్రీనివాస్ రాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రతి గ్రామం లోనూ,మండలంలోనూ,నియోజ కవర్గంలో నూప్రతిఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని, నేడు ఒక మొక్క నాటితే వచ్చేఏడాదికిఅదికొందరికి నీడను ఇచ్చే అవకాశం ఉందని, అందుకే మంత్రికి పుట్టినరోజు సందర్భంగా అన్నమయ్య జిల్లా తరపున తాము అందించే మంచి కానుక ఈ మొక్కలు నాటే కార్యక్రమం అని ఆయన తెలియజేశారు.

# ఉగ్రవాదులను అరెస్ట్ చేసి పెద్ద ఉపద్రవం నుండి కాపాడిన పోలీసులు

▪ రాయచోటిలో ఉగ్రవాద మూకలు ఉన్నట్లు అనేక దఫాలుగా భారతీయ జెండా పార్టీ డిమాండ్ చేసాం

▪ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతుర్ రమేష్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పలురాష్ట్రాలలోఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడి పోలీసులకు కంట పడకుండా తప్పించుకొని తిరుగుతున్న ఉగ్రవాద మూకలను అరెస్టు చేసిన తమిళనాడు, ఏపీ పోలీస్ యంత్రాంగానికి జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ప్రత్యేక అభినం దనలు తెలియజేశారు. రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులోని జిల్లా అధికార ప్రతినిధి పాలగిరి శ్రీనివాసరాజు, అసెంబ్లీ కన్వీనర్ నిర్మల్ కుమార్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద గజపతిరాజుతో కలిసి వారు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



వారుమాట్లా డుతూ ఉమ్మడి కడప జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసుకొని ఉగ్రవాదుల కార్యకలాపాలకు సహకరిస్తున్నటువంటి ప్రజా ప్రతినిధులు గాని ఇతరులు గాని ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రధానంగా ఉగ్రవాదుల నివాసాలలో సోదాలు నిర్వహిం చినపుడు మూడు రాష్ట్రాల యొక్క ప్రధాన నగరాలు మ్యాపులతో పాటు రైల్వే సంబంధించిన రహదారులను కూడా లక్ష్యంగా పెట్టుకున్నట్లు కూడా వారు గుర్తించాల న్నారు. అదేవిధంగా రాయ చోటి, మదనపల్లి ఇతర ప్రాంతాలలో ఇటీవల జరిగిన దాడులు అల్లర్లు వీరి పాత్ర ఉందా లేదానే విషయాన్ని కూడా పోలీసులు విచారించాలన్నారు.ఉగ్రవాద మూకల అరెస్టుచేసిన నేపథ్యంలో అన్నమయ్య ప్రాంత ప్రజలు కూడా ఉలిక్కిపాటు గురి అయ్యారని భవిష్యత్తులో ఇటువంటి ఉగ్రవాద మూకలు చర్యలపై పోలీసు యంత్రాంగం కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్...

**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రం సిద్దారెడ్డిగారిపల్లెకు చెందిన కే.బాబ్ జాన్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే సగటు జీవి. శుక్రవారం తంబళ్లపల్లె నుండి పెద్దమండెం రహదారి వైపు ప్రయాణికులతో ఆటోతో వెళుతుండగా నడిరోడ్డులో రూ 23,300 పడి ఉండగా కనుగొని సరాసరి పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఆ డబ్బు సొంతదారునికి అందజేయాలని ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి కి అందజేశాడు. ఎస్సై ఆటో డ్రైవర్ బాబ్ జాన్ నిజాయితీ ని మెచ్చుకొని ప్రశంసించి ప్రతి ఒక్కరు బాబ్ జాన్ ను ఆదర్శంగా తీసుకోవాలని డబ్బు స్వంతదారునికి అందిస్తామని విలేకరులకు తెలిపారు.



# మామిడి రైతులతో మమేకమైన కూటమి నాయకులు

▪ తోతపూరి మామిడి రైతులను అన్ని విధాల ఆదుకుంటాం ▪ రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి

▪ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మామిడి రైతులు ▪ మామిడి రైతులను నిండా ముంచిన పెద్దిరెడ్డి కుటుంబం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో, రవాణా శాఖ మంత్రి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మామిడి రైతులతో కూటమి శ్రేణులు కలయతిరిగారు. కష్టకాలంలో ఉన్న మామిడి రైతులకు కోత దశలోనే తోతాపూరి రకానికి టన్నుకు 12 వేల రూపాయల మద్దతు ధర ప్రకటించడంతో మామిడి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి నాయకులు, రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి పేర్కొన్నారు. శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో మామిడి జ్యూస్ ఫ్యాక్టరీలు 8 వేల రూపాయలు మరో నాలుగు వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని ఆయన తెలిపారు. ఇబ్బందులకు గురవుతున్న మామిడి రైతులకు ప్రభుత్వం 4 రూపాయలు సబ్సిడీ రూపంలో అందజేస్తుందని తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా మామిడి రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించలేని వైసిపి ప్రభుత్వం నేడు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తూ మామిడి రైతుల వద్ద తిరగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చిత్తూరు లో ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొసి తమ సొంత ఫ్యాక్టరీలకు కిలో రూ. 3 కొనుగోలు చేసి మామిడి



రైతులను నిండా ముంచినది పెద్దిరెడ్డి కుటుంబం కాదా అని ఆయన ప్రశ్నించారు. మద్దతు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ఆత్మహత్యే శరణ్యం అన్న సమయంలో సబ్సిడీ అందజేసిన కూటమి ప్రభుత్వం యొక్క రుణం తీర్చుకోలేమని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని బోనమల ఖాదర్ వలి తెలిపారు.

# ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్దాం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్దామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డిఅన్నారు.అధికారంలోకివచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారని విరుచుకుపడ్డారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకంకిందపెట్టుబడిసాయం ఇంతవరకూ అంద లేదన్నారు.బీసీలకు50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా. నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగా చేశారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడంలేదన్నారు. చంద్రబాబు ఎన్నికల హామీలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించి, ఏ విధంగామోసంచేశారోప్రజలను చైతన్యవంతులను చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కూటమి మోసాలను వివరిద్దాం : ఏడాది పాలనలో కూటమి నాయకులను నమ్మి ఓట్లేసిన ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాల న్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ –మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటిం టికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ 5 వారాల బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నియోజక వర్గ సమావేశ అనంతరం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియజేయాలన్నారు. మండల స్థాయి నాయకులు గ్రామగ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచా రం చేసిన అనంతరం ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాల నను వివరించా లన్నారు. కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

క్యూఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలి : ప్రజలకు చేరువయ్యేందుకు ఈ కార్యక్రమంలో క్యూఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్‌నొక్కితేకూటమివాగ్దానాలు నెరవేరకపో వడం

- ఎన్నికల హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను వంచించిన చంద్రబాబు
- జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్టీ శ్రేణులు శాయశక్తులా కృషి చేయాలి
- పార్టీ కార్యకర్తలు, నాయకుల కష్టనష్టాలలో ఎల్లవేళలా తోడుగా ఉంటాలి
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

వల్లఒక్కోకుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలుచూపిస్తాయనిశ్రీకాంత్‌రెడ్డి వివరించారు.

అప్పులతో రాష్ట్రం అధోగతి : ఏడాది పాలనలో సంక్షేమ పథకాలను అమలు చేయకుండానే రూ 1.50 లక్షల కోట్లను చంద్రబాబు అప్పులు చేశారన్నారు. గతవైఎస్ఆర్‌సిపిప్రభుత్వంలో ఐదేళ్ల కుగానురూ3లక్షల కోట్లను అప్పులు చేసి ,ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలను అందించార న్నారు. గుంటూరులో మిర్చి రైతుల సమస్యలపైన,పొదిలో పొగాకు రైతుల సమస్యలపైనప్రభుత్వం పై జగన్ ఒత్తిడిచేశారని,త్వరలోమామిడి రైతుల సమస్యలపై బంగారుపాలెంకు రానున్నారన్నారు. జగన్ ఒత్తిడి చేస్తుంటేనే ప్రభుత్వ పెద్దలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తున్నారన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో ముందుకు వెళ్తాం

ఘన నివాళులు అర్పించిన చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** మన్యంవీరుడుఅల్లూరి సీతారామ రాజు స్ఫూర్తితో ముందుకు వెళ్తామని,దోపిడి దారుల కబంధ హస్తాల నుండి ప్రజలను రక్షించేందుకు,దేశ స్వతంత్ర వికాసానికి పోరాడుతూ ఎదురు నిలిచిన దేశ భక్తుడు అల్లూరి అని,ఆయన అడుగు జాడల్లో నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసంపనిచేస్తామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ముందుగా అల్లూరి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శరత్‌కుమార్‌రాజు,విశ్వనాథ్‌రాజు,సుబ్రహ్మణ్యంరాజు,సతీష్‌రాజు, శివరామ రాజు,సూర్యనారాయణరాజు,సురేంద్ర, మేడికొండ రవి, కళాధర్, వెంకటేశ్వర నాయుడు,పరుశురాంనాయుడు,తేజలఆనంద్,శంకర్రాజు, సురేష్‌యాదవ్, సు ధీర్‌రాజు,తులసినాగేంద్రపలువురుటిడిపినాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

అందరూ సోదరభావంతో మెలగాలి - జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు. అందరూ సోదర భావంతో మెలగాలని సూచించారు. జిల్లాలో మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# ప్రతి ఒక్కరిని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** మా కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయింది మా ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది తల్లీ అని ఓ మైనారిటీ మహిళ ను తంబళ్లపల్లె ఇంచార్జ్ జయచంద్రారెడ్డి అడగ్గా చాలా బాగుందని ఆయనకు పూలమాలవేసి శాలువతో సన్మానం చేయడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. శుక్రవారం సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లె క్రాస్ రోడ్లో ఇంటింటికి జయచంద్రారెడ్డి తిరిగి తమ ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయా సమస్యలు ఏమైనా ఉన్నాయా అధికారులు పరిష్కరిస్తున్నారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు విధిగా అందుతున్నాయని సమస్యల పరిష్కారంలో అధికారులు సహకరిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో అధికారులు దమ్మీలై నాయకుల పెత్తనం జరిగేదని నేడు అధికారులు, అధికార పార్టీ నాయకుల సహకారంతో సకాలంలో పెన్షన్, ప్రభుత్వపథకాలుపంపిణీసజావుగా నిర్వహిస్తు న్నట్లుచెప్పడంతో హర్షధ్వానాలు మిన్ను ముట్టాయి.



ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు బేరి శ్రీనివాసులు, బీఎంఆర్, కాలా నారాయణ, పురుషోత్తం, ఉత్తమ రెడ్డి, రామచంద్ర, నరసింహులు, మ్యూజికల్ శివ, మణి,రామాంజులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# అభివృద్దే లక్ష్యంగా విజన్ 2047

రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న చమర్తి




**రాజంపేట,మేజర్ న్యూస్ :** అభివృద్దే లక్ష్యంగా విజన్ 2047 ముఖ్య ఉద్దేశం అని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం 2047 లక్ష్యానికి చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పక్కాగా ప్రణాళికలు తయారు చేసేం దుకు నియోజక వర్గంలోని సబ్ కలెక్టర్ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు రాజంపేట తహసిల్దార్, ఎంపీడీవో,లతో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలని ఆర్థిక అసమానతలు తగ్గించాలని ప్రభుత్వ ప్రజలు ప్రైవేటు భాగస్వామ్యంతో బి ఫోర్ విధానంలో పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. ఇందుకోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 సూత్రాలతో విజన్ 2047 లక్ష్యాలను ఒక నివేదికగా తయారుచేసి విడుదల చేశారని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని మొదటి సూత్రంగా ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి కల్పనే రెండోసూత్రమని చెప్పారన్నారు. దీంతోపాటు పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలు ఇచ్చే దిశగా కృషి చేయమన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనా భాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చుతగ్గుల సమన్వయం చేయటాన్నిఉద్యమంగాచేపట్టాలని సూచిం చారని తెలిపారు ప్రతి ఒక్కరికి నైపుణ్య శిక్షణ ఇప్పించి మానవ వనరుల అభివృద్ధి చేయడం మూడో సూత్రంగా ఉందని చెప్పారు.ఒకప్పుడు 2020 తో భవిష్యత్తు ను ఎలా అయితే నిర్మించారో నేడు విజన్ 2047 పేరుతో మరివిప్లవానికి రూపకల్పన చేస్తున్నారని ఆయన అన్నారు.

# మాజీ సీఎం జగన్,పెద్దిరెడ్డి, వైసీపీ శ్రేణులకు అంతా మంచి జరగాలి

– అజ్మీర్ దర్గాలో ఛాదర్ సమర్పించిన నిస్సార్ అహమ్మద్ – దర్గా పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్న వైకాపా మదనపల్లె సమన్వయకర్త


**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి,మాజీమంత్రి,పుంగనూరుఎమ్మెల్యే పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుం బాలకు అంతా మంచిజరగాలని,కూటమిప్రభుత్వ అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు ఎదుర్కోవడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తగినంత బలం ఆత్మస్థైర్యం,అల్లాహ్ ఆశీస్సులు వుండాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కోరుతూ అజ్మీర్ దర్గాలోఛాదర్ సమర్పించారు.పవిత్ర శుక్రవారం ముస్లింల పవిత్ర పుణ్య క్షేత్రమైన అజ్మీర్ దర్గాను మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కుటుంబ సమేతంగా సందర్శించారు.ఛాదర్ సమర్పించి, చదివింపులు కార్యక్రమం నిర్వహిం చారు.అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేసి మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు.రెడ్ బుక్ రాజ్యంగం అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలను పలు ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోందని,కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై వైసిపి చేస్తున్న పోరులో విజయం సాధించాలని,మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి,మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాలకు అంతా మంచి జరగాలని నిస్సార్ అహమ్మద్ (దువ్వ) ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అజ్మీర్ దర్గా ఎంతో చారిత్రకమైందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని,రైతాంగం పడుతున్నా నష్టాల నుంచి గట్టెక్కాలని కోరుకున్నారు.కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని దైవాన్ని ప్రార్థించినట్లు తెలిపారు.



## నేడు సినీ నటుడు దావూద్ రాక...

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని మదనపల్లి రోడ్డు లో శ్రీవారి ఎంటర్ప్రైజెస్, మొబైల్ షాప్ ను జబర్దస్త్,సినీ నటుడు దావూద్ శనివారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు మొబైల్ షాప్ ఓనర్ గోవర్ధన్ తెలిపారు. ప్రొద్దుటూరు కు చెందిన సినీ నటుడు దావుద్ శ్యాం సింగరాయ్, ప్రసన్న వదనం, ఒరేయ్ బుజ్జిగా, త్రిబుల్ ఆర్, ఇస్మార్ట్ శంకర్, శ్రీమతి కుమారి, జెర్సీ, మర్డర్ సినిమాలతో పాటు పలు సీరియల్లలో నటించాడు. ఆషాడ మాసం బంపర్ ఆఫర్లో భాగంగా వాషింగ్ మిషన్, టీవీ, ఫ్రిజ్ లు కొన్నవారికి వెయ్యి రూపాయల విలువ గల కుక్కర్, ఎయిర్ బర్డ్స్ ఉచితంగా అందజేస్తున్నట్లు ఎంటర్ప్రైజెస్ యజమాని తెలిపారు.

## వోల్టేజ్ విద్యుత్ సమస్యను తీర్చిన మంత్రి మండిపల్లి



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలం బలిజపల్లె గ్రామస్తులు కొన్ని సంవత్సరాలుగాలో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి, నూతన 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ పెట్టించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బైసాని వంశస్థులు పీర్లకు భాషకాలు సమర్పణ

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లె మండలం స్థానిక ఎర్రగుంట కోటలో ఈరోజు పీర్ల పండగ మొదటి రోజున బైసాని వంశస్థులు ఎన్నో తరాల నుంచి వస్తున్న ఆచారాన్ని గౌరవిస్తూ ఆచార సంప్రదాయాలను పాటిస్తూ భాషకాలను పీర్ల కోటంలో సమర్పించిన అనంతరం గంధంతో శాస్త్రోత్తంగా పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుంచి మేల తాళాలతో భాజా భజంత్రీలతో వీధి వీధినా పీర్లను ఊరేగింపుగా చేయడం జరిగినది అక్కడున్న భక్తులు పీర్లకు పూజలు నిర్వహించడం జరిగినది. అంతేకాకుండా కార్యక్రమంలోబైసానికిరణ్‌కుమార్,చైతన్యశ్రీ,సతీష్‌కుమార్,జశ్వంత్ కుమార్, రాజరాజేశ్వరి సుధీర్,గుంటూరు గోవర్ధన్, భార్గవి, రోహిణి, లీలా కృష్ణా, మహాదిత్యతీరువేంకటశ్రీవత్సవ్‌మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించారు.



## దేశంలో సంక్షేమ పథకాలకు ఆజ్యం పోసిన తెలుగుదేశం పార్టీ

**రామపురం మేజర్ న్యూస్:** దేశంలోనే సంక్షేమ పథకాలకు ఆజ్యం పోసిన పార్టీ తెలుగుదేశం అని ఐటీడీపీ ఛాంపియన్ నాగభూషణ్ రెడ్డి అన్నారు మండలంలోని రాచపల్లి పంచాయతీ 60 పోలింగ్ బూత్ పరిధిలో గురువారం సుపరిపాలన తొలి అడుగు 4.1 డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా యువజన క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ఇంటికి వెళ్లి తెలుగు దేశం పార్టీనారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగాప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పలాలు అందినవా లేవా? అని అడుగు తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ బూతు లెవల్ లో ఇంటింటికి వెళ్లి ఇంటిలోని వృద్ధులకు నెల నెల ఒకటో తేదీన 4000 పెన్షన్ దివ్యాంగులకు 6000 పెన్షన్ వస్తుందా లేదా ఉచిత గ్యాస్ తల్లికి వందనంఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతున్న అందరికీ డబ్బులు పడ్డాయా లేదా తెలుసుకుంటూ ఎలాంటి సౌకర్యాలు కావాలి తెలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూసుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో అప్డేట్ చేసి గ్రామంలోపర్యటించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగిరెడ్డి లక్ష్మిరెడ్డి భాస్కర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి మదన వేణుగోపాల్ కిరణ్ కుమార్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి రవి కాసిం పీరా కార్యకర్తలు పాల్గొన్నారు

## చంద్రబాబు పాలనలోనే పేదలకు అభివృద్ధి పథకాలు.. దాసరిపల్లి జయచంద్రరెడ్డి



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట మండలం భీరంగి గ్రామంలో మొదట రేణుకయల్లమ్మ తల్లిని దర్శించుకుని తరువాత డోర్ టు డోర్ కార్యక్రమం శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి జనం బాట పట్టి.. ఏడాది కాలం లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.సమస్యలనూ తెలుసుకున్నారు.ఈసందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు, వసతులతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభివృద్ధి కూడా వేగవంతంగా చేస్తున్నామని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం వేగంగా ముందుకు వెళుతుందని, ఒక ఏడాదిలో తాము చేసిన పథకాలను నిరుపేదలకు పింఛన్లు, ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఇంకా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,18 సంవత్సరాల పైబడిన మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున, నిరుద్యోగ భృతి, కుట్టు మిషన్లు, ఇలా ఎన్నో పథకాలను ప్రజల కోసం తీసుకు వచ్చామని, అలాగే గ్రామాల్లో



పలు మౌలిక సదుపాయాలు రహదారులు త్రాగునీరు భవిష్యత్తులో అన్ని హామీలతో పాటు ప్రజలకు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికిన్యాయంజరిగేలా,రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలన ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, మస్తాన్ రెడ్డి,దాదం లోకనాథరెడ్డి,దేరంగుల నారాయణ, చావిడి కిట్టన్న, మస్తాన్ రెడ్డి, మోటుకు శివ, సుబ్బారెడ్డి, దేవర శివారెడ్డి, సుబ్బన్న, చౌడప్ప,రవి, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎంపిఎల్ ఆక్వా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – ఘనస్వాగతం పలికిన యజమాని పి.రెడ్డెప్ప





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,పుంగనూరు రోడ్డు సమీపంలోని నెమలి వెంకటరమణరావు వీధిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎంపీఎల్ ఆక్వా ప్రొడక్ట్స్ వాటర్ ప్లాంటును ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా ప్రారంభించారు.యజమాని పి.రెడ్డెప్ప శుక్రవారం ఈ వాటర్ ప్లాంటును ప్రారంభించారు.ఉదయం ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,పలువురు పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు,వ్యాపారస్తులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.రెడ్డెప్పకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాలో సుమారు 20 ఏళ్ల అనుభవం ఉంది.గతంలో ఈయన స్థాపించిన వాటర్ ప్లాంట్ ద్వారా వాటర్ క్యాన్లు,వాటర్ ప్యాకెట్లు సరఫరా అయ్యేవి.కాలానుగుణంగా పెద్దపెద్ద ఫంక్షన్లు,వివాహ కార్యక్రమాలు,గృహప్రవేశాలు ,ఇతర శుభకార్యక్రమాలకు ఎక్కువగా వాటర్ బాటిల్స్ వాడటం జరుగుతుంది.ఈ డిమాండును గ్రహించి రెడ్డెప్ప తన వాటర్ ప్లాంట్ నుండి కాల్,ఆఫ్,వన్ లీటర్ వాటర్ బాటిళ్లను తన ప్లాంట్ నుండి తయారు చేయించి అవసరమైన వారికి సరఫరా చేయనున్నారు.ఇంతకు మునుపు శుభ కార్యక్రమాలకు వాటర్ బాటిల్స్ కావాలంటే ఎక్కువ డబ్బులు వెచ్చించి కంపెనీ బాటిళ్లను కొనుగోలు చేసేవారు.రెడ్డెప్ప స్థాపించిన ఎంపిఎల్ ఆక్వా ప్రొడక్ట్స్ ప్లాంట్ ద్వారా ఇకనుండి అవసరమైన వారికి వాటర్ బాటిల్స్ ఎప్పుడైనా అందుబాటులోకి రానున్నాయి.ఈ సందర్భంగా తన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా విచ్చేసినందుకు యజమాని రెడ్డెప్ప కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు మల్లెల గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

– యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఈనెల 6వ తేదీ అనగా (ఆదివారం) వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో పెద్దతిప్పసముద్రం,మల్లెల పంచాయతీ, ఉపరోళ్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆదివారంఉదయం11 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్,దీర్ఘకాలిక కీళ్లు మరియు ఎముకల నొప్పితో బాధపడుతున్న వారికి వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించబడునున్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించ బడునున్నారు. ముఖ్యంగా ఈసీజీ,ఎకో,ముందస్తుగా క్యాన్సర్ వ్యాధిని గుర్తించేందుకు పాప్ సీమర్ టెస్ట్ తదితర పరీక్షలు ఉచితంగా చేయబడునన్నారు. ఈ అవకాశాన్ని మండల, నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ 9916073322, 9177145294, 9347865511, 709332 4799,7671950727,9014426243 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## తెదేపా కేంద్ర కార్యాలయంలో అల్లూరి ఘనంగా సీతారామరాజు జయంతి

– హాజరైన టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మన్యం ప్రజల మాన,ప్రాణ రక్షణ కోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగమూర్తి భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవం వైపు నడిపించే స్ఫూర్తిని అందించిన తెలుగు వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని శుక్రవారం మంగళగిరి కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు,పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య,మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబుతో కలిసి తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ పి.సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లా డుతూ ఆంగ్లేయుల వెన్నుల్లో వణుకు పుట్టించారన్నారు. ఆయన విప్లవపోరాటంయువతల్లో స్ఫూర్తినింపిందన్నారు. టిడిపి ప్రముఖులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

## వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ వీరాంజనేయ స్వామి 34 వ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు సిద్ధవటం మండలంలోని మాధవరం,1,2,3, వార్డు గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి వీరాంజనేయ స్వామి 34వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీరాములు శుక్రవారంమాట్లాడుతూ స్వామివారికి ఉదయం గణపతి పూజ, ఆకు పూజ, కుంకుమార్చన, తదుపరి 11 గంటలకు తీర్థ ప్రసాదాలు కార్యక్రమాలు నిర్వహించామని రాత్రికి ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు